ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 20.08.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, అభివృద్ధికి గణనీయంగా తోడ్పడతాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. రాబోయే ఐదేళ్లలో భారత ఆటోమొబైల్ పరిశ్రమ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి అన్నారు.
3. NDA కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి CP రాధాకృష్ణన్ ఈరోజు నామినేషన్ దాఖలు చేస్తారు.
4. రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో దక్షిణ ద్వీపకల్పం, దాని ఆనుకుని ఉన్న మధ్య భారత్ లో రుతుపవనాలు చురుకుగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

--------------------

**PM - WANG YI**

భారత్-చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, అభివృద్ధికి గణనీయంగా తోడ్పడతాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భారత్-చైనా సరిహద్దులో శాంతి, ప్రశాంతతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. సరిహద్దు సమస్యకు న్యాయమైన, సహేతుకమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో సమావేశానంతరం ప్రధానమంత్రి ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా, టియాంజిన్‌లో జరుగుతున్న SCO శిఖరాగ్ర సమావేశానికి చైనా అధ్యక్షుడు జి.

జిన్‌పింగ్ నుంచి సందేశం, ఆహ్వానాన్ని వాంగ్ యి ప్రధానమంత్రికి అందజేశారు. గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జరిగిన సమావేశం నుంచి పరస్పర గౌరవం, ఆసక్తి, సున్నితత్వంతో ద్వైపాక్షిక సంబంధాలలో స్థిరమైన, సానుకూల పురోగతిని నరేంద్రమోదీ స్వాగతించారు.

**NSD**

------------------------

**PM- GAYA PROJECT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి బీహార్ లోని గయాలో ఆంట - సిమారియా ప్రాజెక్టును ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులో గంగా నదిపై దాదాపు రెండు కిలోమీటర్ల పొడవైన వంతెన ఉంది. ఇది పట్నా జిల్లాలోని మోకామా, బెగుసరాయ్ లను అనుసంధానం చేస్తుంది. భారత జాతీయ రహదారి సంస్థ సభ్యుడు అనిల్ చౌదరి న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.... ఈ వంతెనను పాత 2-లేన్ల రైలు కమ్-రోడ్ వంతెన 'రాజేంద్ర సేతు'కు సమాంతరంగా నిర్మించినట్లు తెలిపారు. కొత్త వంతెన ఉత్తర బీహార్, దక్షిణ బీహార్ ల మధ్య ప్రయాణించే భారీ వాహనాలకు అదనపు ప్రయాణ దూరాన్ని 100 కిలోమీటర్ల మేర తగ్గిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు భారీ వాహనాలకు ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ఇంధనం, వాహన నిర్వహణ వ్యయాన్ని ఆదా చేస్తుందని తెలిపారు. కాగా, 2017లో ప్రధానమంత్రి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

**NSD**

------------------------

**GADKARI-KPMG REPORT**

రాబోయే ఐదేళ్లలో భారత ఆటోమొబైల్ పరిశ్రమ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. న్యూఢిల్లీలో నిన్న KPMG నివేదికను విడుదల చేస్తూ మంత్రి, ప్రస్తుతం ఆటోమొబైల్ రంగం ఏటా 14 శాతం పెరుగుతుందని

తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వే, సౌరంగ ప్రాజెక్టులు దేశంలో కనెక్టివిటీని పెంచుతూ, లాజిస్టిక్స్ ఖర్చులను, ప్రయాణ సమయాన్ని ఎలా తగ్గిస్తున్నాయో వివరించారు. పర్యావరణహితమైన రవాణాను ప్రముఖంగా ప్రస్తావిస్తూ మంత్రి... ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ తయారీపై దృష్టి సారించిందని చెప్పారు.

**NSD**

**-----------------------**

**CABINET**

రాజస్థాన్‌లోని కోట-బుండి వద్ద 1,507 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ అభివృద్ధికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఒడిశాలో 8,307.74 కోట్ల రూపాయల వ్యయంతో 6-లేన్ల యాక్సెస్-నియంత్రిత క్యాపిటల్ రీజియన్ రింగ్ రోడ్ నిర్మాణానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ భువనేశ్వర్ బైపాస్ కటక్, భువనేశ్వర్ - ఖోర్ధా నగరాల నుండి భారీ వాణిజ్య ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు ప్రయోజనాన్ని అందిస్తూ, సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచి, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గిస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 74.43 లక్షల ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలను, 93.04 లక్షల పరోక్ష ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్తుంది.

**SB ASHWINI VAISHNAV**

**NSD**

**-----------------------**

**NDA - VP NOMINATION**

NDA కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి CP రాధాకృష్ణన్ ఈరోజు నామినేషన్ దాఖలు చేస్తారు. NDA నాయకులందరూ ఈ నామికేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. CP రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపక్ష పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన NDA పార్లమెంటరీ పార్టీ

సమావేశంలో ప్రధానమంత్రి... రాధాకృష్ణన్‌ను NDA ఎంపీలకు పరిచయం చేశారు. ఆయన సుదీర్ఘ ప్రజా జీవితంలో పార్లమెంటు సభ్యుడిగా, గవర్నర్‌గా సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు.

సమావేశానంతరం, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... ఉపరాష్ట్రపతి ఎన్నికలో రాధాకృష్ణన్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని ప్రధానమంత్రి అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు విజ్ఞప్తి చేశారని అన్నారు.

**SB KIRAN RIJIJU**

ఇదిలా ఉండగా, ప్రతిపక్ష ఇండి కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డిని ప్రకటించింది. కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నిక వచ్చే నెల 9వ తేదీన జరుగుతుంది. ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్లు దాఖలు చేయడానికి రేపు చివరి తేదీ. నామినేషన్ల పరిశీలన ఎల్లుండి జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ ఈ నెల 25 న ముగుస్తుంది.

**NSD**

------------------------

**JAISHANKAR - RUSSIA**

రష్యాలో మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ S జయశంకర్ నిన్న సాయంత్రం మాస్కో చేరుకున్నారు. ఈరోజు వాణిజ్య, ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగే భారత్-రష్యా అంతర్-ప్రభుత్వ కమిషన్ 26వ సెషన్‌కు ఆయన సహ అధ్యక్షత వహిస్తారు. మాస్కోలో జరిగే భారత్-రష్యా వ్యాపార వేదిక సమావేశంలో ప్రసంగిస్తారు. ఈ పర్యటనలో విదేశాంగ మంత్రి, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సమావేశమై ద్వైపాక్షిక ఎజెండాను సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ సవాళ్లపై చర్చిస్తారు. భారత్-రష్యాల దీర్ఘకాలిక సంబంధాలను, ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయడం ఈ పర్యటన లక్ష్యం.

**NSD**

------------------------

**INDIA POST- IT 2.0**

దేశవ్యాప్తంగా ఐటీ 2.0 - అధునాతన తపాలా సాంకేతికత అమలుతో డిజిటల్ పరివర్తనలో ఒక కొత్త యుగంలోకి ప్రవేశించినట్లు భారతీయ తపాల వ్యవస్థ నిన్న ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మార్గదర్శకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం, డిజిటల్ ఇండియా వైపు తమ ప్రయాణంలో ఒక మైలురాయిగా ఆ సంస్థ అభివర్ణించింది. సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పోస్టల్ టెక్నాలజీ ద్వారా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ ప్రభుత్వానికి చెందిన మేఘ్‌రాజ్ 2.0 క్లౌడ్‌పై నడుస్తుంది.

**NSD**

------------------------

**INDIA'S SOLAR SURGE**

భారత్ ప్రపంచంలోనే 3వ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారుగా అవతరించింది. దేశంలో సౌర ఉత్పాదక సామర్థ్యం రెట్టింపుతో, పారిస్ ఒప్పందం లక్ష్యానికి ఐదేళ్ల ముందే COP26 పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని సాధించింది. ప్రస్తుతం మొత్తం వ్యవస్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యమైన 484.82 గిగావాట్లలో 50 శాతానికి పైగా శక్తిని పునరుత్పాదక ఇంధనాలు అందిస్తున్నాయి. మన దేశం సౌర విద్యుదుత్పత్తి 100 గిగావాట్లు దాటాక, 2030 నాటికి 500 గిగావాట్ల పర్యావరణహిత ఇంధనాన్ని, 2070 నాటికి నెట్ జీరో ను చేరుకునే లక్ష్యంతో ఉంది.

**NSD**

------------------------

**IMD**

రాబోయే రెండు నుండి మూడు రోజుల్లో దక్షిణ ద్వీపకల్పం, దాని ఆనుకుని ఉన్న మధ్య భారత్ లో రుతుపవనాలు చురుకుగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

కర్ణాటక, గుజరాత్, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవాలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

**-----------------------**

**SB** **MP I**
**20.8.25**

**PM - WANG YI**
Prime Minister Narendra Modi said that the stable and constructive ties between India and China will contribute significantly to regional and global peace and prosperity. Prime Minister also emphasized the importance of maintaining peace and tranquillity on the India-China border, and reiterated India's commitment to a fair, reasonable and mutually acceptable resolution of the boundary question. Prime Minister stated this, after the meeting with Chinese Foreign Minister Wang Yi in New Delhi yesterday. Mr Yi handed over message and invitation from Chinese President Xi Jinping to the Prime Minister for the SCO Summit being held in Tianjin.

Prime Minister Modi welcomed the steady and positive progress in bilateral ties since his meeting with President Xi in Kazan last year, guided by mutual respect, mutual interest and mutual sensitivity, including the resumption of the Kailash Manasarovar Yatra. He thanked President Xi for the invitation to the SCO Summit and conveyed his acceptance. He expressed support for China's Presidency of the SCO Summit and said that he looked forward to meeting President Xi in Tianjin. Meanwhile, sources said that China has promised to address three key concerns of India. They said Chinese Foreign Minister Wang Yi assured External Affairs Minister Dr S Jaishankar during their meeting yesterday that China is addressing India’s needs of fertilisers, rare earths and tunnel boring machines.

**<><>CB/Suparna/1951 hrs**

**SJ MP-I**
**20.08.2025**
**PM- GAYA PROJECT**

Prime Minister Narendra Modi will inaugurate Aunta - Simaria project in Bihar's Gaya on 22nd of this month. The project includes a nearly two kilometer long bridge over river Ganga, which will provide direct connectivity between Mokama in Patna District and Begusarai.

Briefing the media in New Delhi, National Highway Authority of India (NHAI) Member, Anil Choudhary informed that this bridge has been constructed parallel to the old 2-lane rail Cum-road bridge 'Rajendra Setu'. He added that the new bridge will reduce extra travel distance by upto 100 kilometer for the heavy vehicles, travelling between regions of North Bihar and South Bihar. Mr Choudhary said that the project will make travel easier as well as faster for heavy vehicles thereby saving on fuel and vehicle operation cost.

The foundation stone of the project was laid by the Prime Minister Narendra Modi in 2017, marking the beginning of a transformational journey to enhance connectivity and support regional development across Bihar.

**C/B RAHISUDDIEN/ 0445/HRS**

**JITENDRA:AK NP-I 19.08.2025**
**GADKARI-KPMG REPORT**

Union Minister of Road Transport and Highways, Nitin Gadkari said that India will become the world’s number one automobile industry within the next five years. Releasing the KPMG Report today in New Delhi, he said, the Automobile sector currently rises through 14 percent annually. The Minister also highlighted how India’s expressway and tunnel projects are boosting connectivity and reducing logistics costs as well as reducing travelling time. Emphasizing the future of green mobility, Mr. Gadkari underlined the government’s focus on electric vehicles and battery manufacturing. He also said that country is well-positioned to lead the global transition towards sustainable transportation.

**BYTE- NITIN GADKARI**

**https://x.com/nitin_gadkari/status/1957823448232649207**

**ADITYA/NITIKA/AKSHIT/2303HRS**

**GAUDRAV** **EP I**
**19.08.25**

**REV CABINET**

Cabinet has approved development of Green Field Airport at Kota-Bundi in Rajasthan at an estimated cost of 1,507 crore rupees. The project includes construction of Terminal Building spanning an area of 20 thousand square meters capable of handling 1000 Peak Hour passengers. **Kota is recognised as the industrial capital of Rajasthan. Kota is also renowned as the Educational Coaching Hub of India. Its prominence in educational and industrial sectors makes the Greenfield Airport a critical infrastructure project, aimed at addressing the anticipated traffic growth in the region.**

Briefing media in New Delhi this afternoon, Information and Broadcasting Minister Ashwini Vaishanw said, Cabinet has also approved construction of 6-lane access-controlled Capital Region Ring Road in Odisha on at a cost of 8,307.74 crore rupees. This Bhubaneshwar Bypass will provide significant benefit to Odisha and other eastern states by diverting heavy commercial traffic away from Cuttack, Bhubaneshwar and Khordha cities. **This will enhance the efficiency of freight movement, reducing logistics cost and driving socio-economic growth in the region.** It will play a pivotal role in regional economic growth, strengthening connectivity between major religious and econmic centers and opening new avenues for trade and industrial development. **The project will also generate approximately 74.43 Lakhs person-days of direct employment and 93.04 lakh person-days of indirect employment.**

**<><>Anupam/Ph/Suparna/1553 hrs**

**SJ::JAIRAJ** **MP-I** **20.08.2025**

**NDA - VP NOMINATION**

**The** National Democratic Alliance (NDA's) Vice Presidential candidate CP Radhakrishnan will file his nomination today. All NDA leaders will participate in the nomination filing process. During the, NDA Parliamentary Party meeting which was held in New Delhi yesterday, Prime Minister Narendra Modi introduced NDA's Vice Presidential candidate, C. P. Radhakrishnan, and felicitated him. Briefing the media after the meeting, Union Parliamentary Affairs Minister Kiren Rijiju said that Prime Minister

Modi appealed to all MPs, including those from the opposition, to elect him unanimously.

**(S/B- KIREN RIJIJU)**

Meanwhile, opposition I.N.D.I.A. bloc has fielded former Supreme Court Judge B Sudershan Reddy as its candidate for the Vice-Presidential election. The Vice Presidential Election will be held on the 9th of next month. Tomorrow is last date of filing nominations for the office of Vice President. The scrutiny of the nominations will take place on the 22nd August while the nominations can be withdrawn by 25th of this month. The election has been necessitated due to the resignation of Jagdeep Dhankhar who tendered his resignation last month citing health reasons. This will be the 17th Vice Presidential election. The Vice-President is elected by an Electoral College, which consists of the members of the Lok Sabha and Rajya Sabha

**<><><>CB/0447HRS**

**SJ** **MP -I**
**20.8.25**

**JAISHANKAR - RUSSIA**

External Affairs Minister Dr. S Jaishankar will co-chair the 26th Session of the India-Russia Inter-Governmental Commission on Trade, Economic, Scientific, Technological and Cultural Cooperation today. Dr Jaishankar will also address the India-Russia Business Forum meeting in Moscow. The External Affair Minister arrived Moscow last evening on a three day official visit to Russia. During the visit, the External Affairs Minister will also meet Russian Foreign Minister Sergey Lavrov and review the bilateral agenda and share perspective on regional and global issues. The visit aims to further strengthen the longstanding and time-tested India-Russia Special and Privileged Strategic Partnership. Mr Jaishankar's visit follows National Security Advisor (NSA) Ajit Doval's recent trip to Moscow, where he held discussions with Russian President Vladimir Putin, First Deputy Prime Minister Manturov, and Secretary of the Security Council Sergei Shoigu.

**<><>Suparna/0459/ hrs**

JEETNDRA NP-I 19.08.2025
**INDIA POST- IT 2.0**

India Post today announced that it has entered a new era of digital transformation with the nationwide rollout of IT 2.0 -- Advanced Postal Technology (APT). The initiative, led under the vision of Prime Minister Narendra Modi and guided by Union Communications Minister Jyotiraditya M. Scindia, is being hailed as a milestone in India Post's journey towards Digital India. Developed indigenously by the Centre for Excellence in Postal Technology, the system runs on the government's MeghRaj 2.0 cloud and is supported by BSNL's nationwide connectivity.The new system offers several next-generation features, including a unified interface, QR-code-based payments, OTP-based delivery, and a 10-digit alphanumeric DIGIPIN to improve accuracy.

**IANS/2225HRS**

**JEETNDRA NP-I 19.08.2025**

**INDIA'S SOLAR SURGE**

India has become the world's 3rd-largest solar energy producer, doubled its solar manufacturing capacity and achieved its COP26 renewable energy target five years ahead of its Paris agreement goal, with renewables now powering over 50 per cent of the country's total installed electricity generation capacity of 484.82gigawatt(GW). After crossing 100 GW of solar power, the country is on track to reach 500 GW of clean energy by 2030 and net-zero by 2070. India's energy journey over the past decade reflects a strategic shift towards self-reliance, sustainability, and innovation. India now ranks 4th globally in Renewable Energy Installed Capacity, 4th in Wind Power, and 3rd in Solar Power capacity. India's solar module manufacturing capacity jumped from 38 GW to 74 GW during FY 2024-25. India's cumulative solar power capacity stood at 119.02 GW as of July 2025. India's progress in the renewable energy sector reflects the country's focused policies and strategic planning.

**IANS/2213HRS**